www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 10 | శనివారం | 14, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు
# నైపుణ్యాలు నేర్పించాలి

- ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం
- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యా శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని

మిగతా 2లో..

## ఆ వేదనను
# మాటల్లోనే చెప్పలేం..

- అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని
- ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ
- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సీఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



**అహ్మదాబాద్,జూన్13 (వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సీఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్ పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ

మిగతా 2లో..

## టాటా గ్రూప్ చరిత్రలో
# ఇదో చీకటి రోజు

- విమాన ప్రమాద ఘటనపై పారదర్శక విచారణ
- ఉద్యోగులకు పంపిన లేఖలో చంద్రశేఖరన్



**అహ్మదాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య):** టాటా గ్రూప్ చరిత్రలో ఇది అత్యంత అంధకారమైన రోజుల్లో ఒకటని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా క్రాష్ గురించి మరోసారి స్పందించారు. శుక్రవారం ఉద్యోగులకు పంపిన భావోద్వేగమైన లేఖలో, చంద్రశేఖరన్ తన బాధను వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తాము షాక్‌లో ఉన్నామని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దీంతోపాటు ఈ ఘటనపై తాము పూర్తి పారదర్శకంగా ఉంటామని హామీ ఇచ్చారు.

మిగతా 2లో..

## అహ్మదాబాద్ ప్రమాదంలో
# బ్లాక్‌బాక్స్ లభ్యం

- దర్యాప్తులో కీలకం కానున్న డేటా

**అహ్మదాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్

మిగతా 2లో..






# సిఎంను కలిసిన కొత్త మంత్రులు

- అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

**హైదరాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య):** మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.



## సీటు విరిగి ఎగిరిపడడంతో
# బతికిపోయా..

- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ

**అహ్మదాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో

మిగతా 2లో..


## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా..
# రైతుభరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం,జూన్13(వార్త వేదిక సూర్య):** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో

మిగతా 2లో..




## మానసిక ఆరోగ్యానికి
# వన్ స్టాప్ వన్ సొల్యూషన్

- అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్

**హైదరాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య):** మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు- ముఖ్యమైనదని కేటీ-ఆర్ అన్నారు. ప్రస్తుతం

మిగతా 2లో..

DGCA
DIRECTORATE GENERAL OF CIVIL AVIATION

## బోయింగ్ విమానాల్లో
# భద్రతా తనిఖీలు

- పరిశీలించి సమగ్రనివేదిక ఇవ్వండి
- ఎయిర్ ఇండియాకు డిజిసిఎ ఆదేశాలు

**అహ్మదాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య):** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని బోయింగ్ 787 విమానాల్లో భద్రతా తనిఖీలు చేపట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది. ఈ మేరకు తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని పేర్కొంది.అహ్మదాబాద్‌గాట్విక్ ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన దృష్ట్యా.. బోయింగ్ విమానాల్లో మెరుగైన భద్రతా తనిఖీలు చేయాలి. సంబంధిత ప్రాంతీయ డీజీసీఏ కార్యాలయాల

మిగతా 2లో..

## ఇరాన్‌పై ఇజ్రాయిల్
# బాంబుల వర్షం

- మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి
- ఇరాన్ అణు శాస్త్రవేత్తలు కూడా మరణించినట్లు వెల్లడి

**టెహ్రాన్,జూన్13(వార్త వేదిక సూర్య):** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయిల్ మెరుపులు దాడులతో విరుచుకుపడింది. శుక్రవారం ఇరాన్ లోని నటాంజ్ యురేనియం కేంద్రంతో సహా కీలకమైన ఇరానియన్ అణు, సైనిక స్థావ



రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులు చేసింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయిల్ జరిపిన ఈ వైమానిక దాడుల్లో ఇరాన్ అత్యున్నత సైనిక అధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్‌స్టాఫ్

మిగతా 2లో..

# ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

- మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం



**పటాన్‌చెరు,జూన్13(వార్త వేదిక సూర్య):** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ-సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

సహకారంతో తక్షణమే వీటిని చేపట్టాలని ఎయిరిండియాను డీజీసీఏ ఆదేశించింది. విమానాలు బయలుదేరే ముందు ఇంధనం పర్యవేక్షణ, క్యాబిన్ ఎయిర్ కంప్రెసర్, ఎలక్ట్రానిక్ ఇంజిన్ నియంత్రణ వ్యవస్థ, హైడ్రాలిక్ వ్యవస్థ, టేకాఫ్ ప్రమాణాల పున:పరిశీలన వంటి తనిఖీలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేసింది. వీటితోపాటు ÷–లఫైట్ కంట్రోల్ ఇన్‌స్పెక్షన్‌ను ప్రవేశపెడుతున్నామని, ఇంజిన్ సామర్థ్యాలకు సంబంధించిన తనిఖీలను రెండు వారాల్లో పూర్తిచేయాలని ఎయిరిండియాకు సూచించింది. బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో గత పదిహేను రోజుల్లో తరచుగా సంభవించిన సమస్యలను వీలైనంత త్వరగా సమీక్షించుకోవాలని సూచించింది. సమీక్ష తర్వాత నిర్వహణ చర్యలను ముగించాలని తాజా ఆదేశాల్లో పేర్కొంది. సంబంధిత తనిఖీల నివేదికను డీజీసీఏకు అందజేయాలని సూచించింది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. బోయింగ్ కంపెనీకి చెందిన 787 డ్రీమ్‌లైనర్ విమానం క్రాష్ అయ్యింది. ఈ ప్రమాదంలో 241 మంది మృతిచెందగా ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో
బయటపడ్డాడు. విమాన ప్రమాదం వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో భారత పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన బోయింగ్ విమానాలను తనిఖీ చేసి రిపోర్ట్ అందజేయాలని ఆదేశించింది. గత 15 రోజుల్లో బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాలలో వచ్చిన పునరావృత సాంకేతిక లోపాలు (స్నాగ్‌లు) సమీక్షించాలని, వాటికి సంబంధించిన అన్ని నిర్వహణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మేజర్ జనరల్ మొహమ్మద్ బాఘేరితోపాటు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి మేజర్ జనరల్ హోస్సేన్ సలామి, ఇతర సీనియర్ అధికారులు మృతి చెందారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దీంతో ఇరాన్ సైన్యానికి భారీ దెబ్బ తగిలింది. కాగా, ఈ దాడులపై స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ.. ఇజ్రాయిల్ పై ప్రతీకారం తీర్చుకుంటామని.. కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ శుక్రవారం తెల్లవారుజామున చేసిన దాడులతో ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి కూడా ఈ దాడిలో మృతి చెందినట్లు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. దీనిని ప్రభుత్వ మీడియా సంస్థ ఐఆర్ఎన్ఎన్ ధ్రువీకరించింది. ఇక ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే ఇరాన్ టాప్ అణుశాస్త్రవేత్తలు కూడా మరణించారు. వీరితోపాటు సైన్యంలోని సీనియర్ జనరల్స్ కూడా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఐఆర్‌జీసీ చీఫ్ స్సేన్ సలామీ కూడా ప్రాణాలు కోల్పోయారు. బాఘేరి టెహ్రాన్‌లో జన్మించారు. ఆయన ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌లో చాలాకాలం పనిచేశారు. 2016లో ఇరాన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. దేశంలో ఇదే అత్యున్నత సైనిక పదవి. మిలిటరీ ఇంటెలిజెన్స్‌లో ఆయన నిపుణుడు. 1980లో ఐఆర్‌జీసీలో చేరి ఇరాన్‌ఇరాక్ యుద్ధంలో పోరాడారు. పొలిటికల్ జియోగ్రఫీలో ఆయన పీహెచ్‌డీ చేశారు. బాఘేరి మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారన్న ఆరోపణలతో అమెరికా, కెనడా, యూకే, ఐరోపా సమాఖ్య ఆయనపై ఆంక్షలను విధించాయి. 202223లో మాషా అమిని మృతికి నిరసనగా చేపట్టిన ఆందోళనలను కూడా ఆయనే అణచివేశారు. ఇజ్రాయెల్ చేసిన దాడులకు తాము ప్రతీకారం తీర్చుకొంటామని ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ ప్రకటించారు. టెల్‌అవీవ్‌కు తీవ్రమైన శిక్షను విధిస్తామన్నారు. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ తొలుత దాడులు చేసింది. ఆ తర్వాత శుక్రవారం ఉదయం రెండో దశ దాడులు ప్రారంభించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌లోని న్యూక్లియర్ ఎ÷–లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్ అవీవ్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే ఐదు విడతలుగా దాడులు చేసింది.
ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రం ధ్వంసమైందని ఐఏఈఏ (అంతర్జాతీయ అణుశక్తి సంసంథ) ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ చీఫ్ గ్రోసీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఐఏఈఏ ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన చెందుతూ.. ఇరాన్‌లో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తోంది. రేడియేషన్ లీకేజీ స్థాయిపై సమాచారం కోసం ఇరాన్ అధికారులను సంప్రదిస్తోంది. ఆ దేశంలో మా పరిశీలకులతో కూడా టచ్‌లో ఉన్నాం' అని పేర్కొన్నారు.

## పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు– కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు– బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మిం చాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

## టాటా గ్రూప్ చరిత్రలో ఇదో చీకటి రోజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం మాటలతో సాంత్వన ఇవ్వలేము. కానీ ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని లేఖలో పేర్కొన్నారు. ఎక్కడ తప్పు జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ తన సందేశంలో చెప్పారు. భారతదేశం, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ నుంచి విచారణా బృందాలు అహ్మదాబాద్‌కు చేరుకున్నాయన్నారు. ఈ క్రమంలో టాటా గ్రూప్ పూర్తి సహకారం వారికి అందిస్తుందని ఆయన వెల్లడించారు. మేము వాస్తవాలను నిర్ధారించిన తర్వాత, ఈ దుర్ఘటన ఎలా జరిగిందో పారదర్శకంగా చెబుతామని ఆయన అన్నారు. ఈ క్రమంలో ఊహాగానాల విషయంలో సహనం వహించాలని కోరారు. ఒక సాధారణ విమానం ఎందుకు ఇంత పెద్ద విపత్తుగా మారిందో తెలుసుకోవడానికి శిక్షణ పొందిన పరిశోధకులే నిర్ణయించగలరని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా, టాటా గ్రూప్‌కు చెందింది. ఈ విమానయానాన్ని 2022 జనవరి 27న అధికారికంగా టాటా గ్రూప్ స్వాధీనం చేసుకుంది. ఇది 69 సంవత్సరాల తర్వాత జరిగింది. ఎయిర్ ఇండియా 1932లో ఎయిర్ ఇండియా టాటాచే స్థాపించబడింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్ళే బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్, జూన్ 12న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఎగురుతున్న వెంటనే మధ్యాహ్నం క్రాష్ అయింది.

# ఆ వేదనను మాటల్లోనే చెప్పలేం..



(మొదటి పేజీ తరువాయి)

మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.



# సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..

(మొదటి పేజీ తరువాయి)

భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు– ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్ కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా.. రైతుభరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడించారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ.6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు.
పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు అవుతుంది.
ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలంగాణలో మినిమం గ్యారెంటీ ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్ లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

## అహ్మదాబాద్ ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్‌కోపైలట్‌ల సంభాషణలన్నీ డీఎఫ్‌డీఆర్‌లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బాక్స్‌గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపింది.

## మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు– మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

## నగరంలో పలుచోట్ల వర్షం

**చురుకుగా కదులుతున్న రుతుపవనాలు**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచన**

హైదరాబాద్,జూన్13(వార్త వేదిక సూర్య): నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాలపై వెళ్తున్న వాహనదారులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 4050 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంత వరకు ప్రాణ, ఆస్థి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతా ల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ




సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించే దానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంట ర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

## ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ– సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు– తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు.

అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు– సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్పించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు తెలుస్తోంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## డివిజన్‌లో విస్తృత పర్యటన చేసిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్ జూన్ 13(వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి విస్తృత పర్యటన చేశారు.మేడిబావి జై భవానీ ఆలయం వద్ద డ్రైనేజీ ఓవర్ ఫ్లో తరచుగా వస్తుందని స్థానికులు కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకురాగా భవిష్యత్ దృష్టిలో పెట్టుకోని నూతన సివరేజీ లైన్ గతం కంటే ఇప్పుడు పెద్ద పైప్ లేని వేయాలని అధికారులకు సూచించారు, సీసీ రోడ్ ఇప్పటికే మంజూరు అయినట్లు త్వరలోనే పనులు చేపడతామని స్థానికులు తెలిపారు అనంతరం ఆర్యసమాజ్, నామాలగుండు, చిలకలగూడ ప్రాంతాల్లో డ్రైనేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు వర్షాకాలం సందర్భంగా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, జి హెచ్ ఎం సి, ఏ ఈ కౌశిక్,బి అర్ ఎస్ నాయకులు కరాటే రాజు, వెంకట్,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ ఆర్ కె పురం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యాక్రమం

**సికింద్రాబాద్, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** సామూహిక అక్షరాభ్యాస కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) రామకృష్ణాపురం ప్రభుత్వ పాఠశాలలోని అక్కడ ఉన్న పిల్లలతో సరస్వతి పూజ




చేయించి అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా స్థానిక స్కూల్ హెడ్ మాస్టర్ బి.కల్పన మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీ సయ్యద్ రూహీ, టి.వర్షా తదితరులున్నారు.

### నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా

## తలసీమియా పిల్లల కోసం కామినేని హాస్పిటల్స్ రక్తదాన శిబిరం

**చందానగర్,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** కామినేని హాస్పిటల్స్, ఎల్‌బి నగర్ వారు ప్రపంచ రక్త దాతల దినోత్సవం (వరల్డ్ బ్లడ్ డోనర్ డే) సందర్భంగా తలసీమియా పిల్లల కోసం రక్తదాన శిబిరంను ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 4:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అని కామినేని హాస్పిటల్స్ పిడియాట్రిక్ విభాగం హెడ్ మరియు సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నరసింహారావు, బ్లడ్ సెంటర్ హెడ్ డాక్టర్




వివేకానంద, తలసేమియా ప్రోగ్రాం నిర్వాహకులు గ్రూప్ హెడ్ సత్య నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా పిల్లలకు తమ హాస్పిటల్‌లో ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. వారి సహాయార్థం రక్త దాతలు శిబిరానికి వచ్చి రక్తం ఇవ్వాలని కోరారు. రక్త దాతలకు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు.

## మనస్థాపంతో చెట్టుకు ఉరివేసుకొని మృతి

**పెద్ద శంకరంపేట, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**

పెద్ద శంకరంపేట మండలం కొత్తపేట గ్రామంలో మనస్తాపం తో చెట్టుకు ఉరి వేసుకుని భేగరి రాజు (26) మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో వెలుగులోకి వచ్చింది.. పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుని భార్య బేగరి బాలమణి 12 సంవత్సరాల క్రితం ఝరాసంగం మండలం కర్కెర వాడ గ్రామానికి చెందిన రాజుతో వివాహం జరగగా భూమి విషయంలో తమ సొంత గ్రామమైన కక్కెర వాడకు వెళ్లి రాత్రి కొత్తపేట గ్రామానికి చెరుకున్నాడు..శుక్రవారం ఉదయం చేను దగ్గరికి కాళ్లకృత్యాలకని వెళ్లి మనస్తాపం తో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. మృతుడు రాజుకు ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నారు ..మృతుని భార్య



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు..





# ప్రమాదాల రహదారిగా కాటేదాన్-గగన్ పహాడ్ రోడ్డు

### తక్కువ వర్షానికే గుంతలు - శాశ్వత పరిష్కారం ఎప్పుడు?

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ఓల్డ్ కర్నూల్ రోడ్డు కాటేదాన్ నుండి గగన్ పహాడ్ వరకు సాగుతున్న ప్రధాన రహదారిపై గుంతలు వల్ల ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడే సమయంలో ఈ గుంటలు పూర్తిగా నీటిలో మునిగి పోవడం వల్ల వాహనదారులకు ప్రమాదాలు అధికమవుతున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, గత కొన్ని వారాలుగా ఈ రహదారిపై అనేక ప్రమాదాలు జరిగాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఆకస్మాత్తుగా గుంతల్లో పడి పోవడం, వాహనాలు అదుపుతప్పడం వంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి. ప్రయాణికులు ఇది ప్రతి రోజు ఎదురవుతున్న కష్టం, కానీ పరిష్కారానికి ఎటువంటి చర్యలు కనిపించట్లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంతేకాకుండా, రాత్రివేళల్లో వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోంది. చీకటిలో గుంతలు కనిపించక పోవడం వల్ల ప్రమాదాల తీవ్రత రెట్టింపు అవుతోంది. చీకటిలో డ్రైవింగ్ చేయడం అంటే మరణంతో పోటీ పడ్డట్టే. దీపాలు లేకుండా, రోడ్డుపై గుంతల మధ్య ఎలాంటి దిశలో వెళ్తున్నామో తెలియడం లేదు అని ఓ స్థానిక యువకుడు వాపోయాడు. ఇప్పటి వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, ముమ్మాటికీ తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేశారు. కొన్ని రోజులకు గుంటలు మళ్లీ ఏర్పడుతుండడంతో సమస్య యథాస్థితికి చేరుతోందని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా, ముమ్మాటికీ తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేశారు. కొన్ని రోజులకు గుంటలు మళ్లీ ఏర్పడుతుండడంతో సమస్య యథాస్థితికి చేరుతోందని స్థానికులు పేర్కొన్నారు.

ఈ పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర అసంతృప్తితో, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి శాశ్వతంగా రహదారి మరమ్మత్తు చేయాలని, అలాగే రాత్రివేళల్లో వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. మరీ ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులకు ఇది ప్రతిరోజూ ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితి అవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సమస్యలు వచ్చినప్పుడు స్పందించడమే కాక, ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేస్తే ఇలాంటి దుర్ఘటనలు నివారించవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.







### విద్యార్థుల విద్యాభ్యాసానికి అడ్డంకి

#### ప్రజ ప్రతినిధులు తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి

### నేతాజీనగర్ మండల పరిషత్ పాఠశాల పరిసరాలలో

# వర్షం నీరు నిల్వ

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్‌దేవ్‌పల్లి - 59వ డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం పాఠశాల ప్రారంభమైన మొదటి రోజునే వర్షం కారణంగా పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ అయ్యింది. ఫలితంగా పాఠశాల ఆవరణ బురదమయంగా మారి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. ఈ పరిస్థితి కారణంగా పాఠశాలలో నైతికంగా విద్యాభ్యాసం కొనసాగడం కష్టమైపోతుందని, విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ముప్పుగా మారుతోందని ప్రధాన ఉపాధ్యాయులు మమత, ఉపాధ్యాయులు మహేశ్వర్ , లక్ష్మి, యాదమ్మ తెలిపారు. పాఠశాల బయట ఉండే నీరు కూడా లోపలికి ప్రవేశించడంతో పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలవుతున్న తరుణంలో సమస్య మరింత పెరగకముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాఠశాల గేటు దగ్గర నిల్వ ఉన్న నీరు, పాఠశాల లోపలికి చేరి మరింత ప్రమాదాన్ని కలిగిస్తోంది. విద్యార్థులు బురదలో నడిచి తరగతుల గదులకు చేరాల్సి రావడం, వారికి వాష్‌రూమ్‌లు మరియు తాగునీటి ప్రాంతాలకు వెళ్లడం కూడా సవాలుగా మారిందన్నారు. వర్షాకాలం ప్రారంభంలోనే ఇంతటి ఇబ్బంది తలెత్తడం నేపథ్యంలో, ఈ సమస్య మరింత పెద్దదవకముందే తక్షణ చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరుతు న్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు నాయకులు స్పందించి మౌలిక సదుపాయాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అక్షరాలు రాసిన చిన్న చేతులు - ఆశల ప్రపంచానికి ఆహ్వానం

### నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వైభవంగా అక్షరభ్యాసం

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ -59 పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మాధవి, ప్రధానోపాధ్యాయులు మమత, ఉపాధ్యాయురాలు సరస్వతి దేవి పూజ కార్యక్రమం నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు సంప్రదాయ పద్ధతిలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ బాల్యంలో విద్యారంభం అనేది ఎంతో పవిత్రమైన ఘట్టం. ఈ దశలో పిల్లలకు మంచి బోధన, మంచి మార్గదర్శకత్వం లభిస్తే, వారు భవిష్యత్తులో గొప్ప స్థానాలకు చేరతారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మమత మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి జీవితంలో అక్షరాభ్యాసం ఒక మధురమైన ఆరంభం. పాఠశాలలో పిల్లలకు కేవలం పాఠాలు మాత్రమే కాదు, ఆచారాలు, అభ్యాసాలు, సంస్కారం కూడా నేర్పించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యలో భాగస్వాములవ్వాలి అని ఆమె పేర్కొన్నారు. నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటివి అనుభూతిని కలిగించే కార్యక్రమాలు, విద్యార్థుల్లో నేర్చుకోవాలనే తపనను పెంపొందిస్తాయి. మా క్లబ్ తరపున విద్యా అభివృద్ధికి ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తాము అన్నారు. ప్రతి విద్యార్థి లోపల ఓ మంచి పౌరుడు ఉన్నాడు. అలాంటి గుణాల వికాసానికి పాఠశాలలు ప్రధాన వేదికగా మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యతపై దృష్టి పెడితే తల్లిదండ్రుల విశ్వాసం



మరింత పెరుగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి మమత పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు పునాది వేస్తున్న అంగన్వాడీలు: ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ

### నేతాజీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా

### "అమ్మ మాట - అంగన్వాడీ బాట" ర్యాలీ, అక్షరాభ్యాసం, మొక్కల నాటింపు కార్యక్రమాలు

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజక వర్గం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట - అంగన్వాడీ బాట" ర్యాలీ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నూతనంగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణకు ఉద్దేశ్యంగా మొక్కల నాటింపు కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి కలిగేలా చేయడం



ముఖ్యం.

అంగన్వాడీలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయి. తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ కేంద్రాలకు తమ పిల్లలను తీసుకురావాలి," అని సూచించారు. నవయువ యువత క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులలో అవగాహన పెరుగుతుంది. మేము సమాజంలో విద్యా మరియు సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాం,అన్నారు క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా భవిష్యత్తు పౌరుల పునాది సిద్ధమవుతోంది. మొక్కల నాటింపు ద్వారా చిన్నారుల్లో ప్రకృతి ప్రేమ పెంపొందుతుంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మమత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిణి మమత, ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ, హెల్పర్లు రూప, స్వప్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

### కాంగ్రెస్ తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం-2025తో రైతులకు మేలు

**మహేశ్వరం, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** భూభారతి రెవెన్యూ చట్టం సదస్సు కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ తాసిల్దార్ నవత,రెడ్డి, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూమహేశ్వరం పోరండ్ల గ్రామం రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, తెలియజేశారు. మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామం లో గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు మదిలాపురం పాండు పోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు,బుడుగు రాఘవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు,తావేటి పాపయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,




పెంజార్ల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ, సర్వగంటి రాజు, పంచాయతి సెక్రటరీ,అల్వాల మల్లేష్ ఇంద్రమ్మ కమిటీ మెంబర్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది,డిప్యూటీ తాసిల్దార్ నవత, ఆర్ ఐ స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్షౌర వృత్తిదారుల సమస్యలపై జూన్ 17న ఇందిర పార్కు

### జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

### -వేముల బిక్షం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** క్షౌర వృతిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంట్ పై పెండింగ్‌లో ఉన్నా బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఎల్. టి.2 కేటగిరీ నుండి ఎల్.టి .4 కేటగిరిగా మార్చాలని కోరుతూ ఈ నెల జూన్ 17న ఇంద్రపార్కు ముందు జరిగే ధర్నాలో క్షౌరవృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు వేముల బిక్షం అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక క్షౌర వృత్తి దారులతో కలిసి విడుదల విడుదల చేశారు.ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ వృత్తిదారులకు (సెలూన్ షాపులకు ) గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 200 యూనిట్లు ఉచితంగా అందించిందని కానీ..నేటికీ వాటి బిల్లులు చెల్లించకుండా కరెంట్ అధికారులు వృత్తిదారులను వేధిస్తున్నారని ఆరోపించారు.

వృత్తిదారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేసి 50 సంవత్సరాల నిండిన క్షౌర వృత్తి దారులకు వృద్ధాప్య పెన్షన్ లను అందించాలని డిమాండ్ చేశారు. 17 న ఇందిర పార్కు లో జరిగే ధర్నాకు క్షౌర వృత్తి దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సంఘం మండల అధ్యక్షులు అన్నందాసు రామలింగం, మండల కోశాధికారి అన్నందాసు విద్యా సాగర్, మండల నాయకులు అన్నం దాసు లింగం అన్నందాసు మత్స్యగిరి ,నల్లపోగుల వెంకన్న, సురేష్ , మత్స్య గిరి, వెంకటేష్ గణేష్, నరేష్ ,స్వామి మల్లేష్ మణికంత, కోడూరు రాములు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






# తాజ్పూర్‌లో డిజిటల్ క్లాస్ ప్రారంభించిన జడ్పి సీఈవో శోభారాణి

### ఆర్ఎస్‌కే ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్‌కు అభినందన

**భువనగిరి రూరల్,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ వారి సొంత నిధులతో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ కి సంబంధించిన స్మార్ట్ టీవీలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో శోభారాణి హాజరై ప్రారంభించారు.

ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా జిల్లా జడ్పీసీఈఓ ఎన్ శోభారాణి, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా.ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో శోభరాణీ మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలకు ధీటుగా స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా ప్రస్తుత కాలంలో తల్లితండ్రులు డబ్బులు లేకపోయిన గవర్నమెంట్ స్కూల్ పై వున్నా అపోహలతో పిల్లలను ప్రైవేట్ స్కూల్ లో చేర్పిస్తున్నారని ఇకనైనా తల్లితండ్రులు అపోహలు మానుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగస్వాములైన ర్యాకల శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతీ మండలానికి ఒకరు దాతలు ఇలా ముందుకు రావాలని అన్నారు.వారు చేసే సేవ కార్యక్రమాలను అభినందిస్తూ వారిని శాలువాతో సన్మానించారు.

ఆర్ఎస్‌కె ఫౌండేషన్ అధినేత డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.భవిష్యత్తు లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఏ విధమైన సహాయం కోరిన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మండల పరిషత్ అధికారి శ్రీనివాస్,మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎంపీఓ. దినకర్, తాజ్ పూర్ గ్రామ పంచాయతీ సెక్రటరి వెంకటేష్, పాఠశాల చైర్మన్ ఓరుగంటి రమ్య, తాజ్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిద్రండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








### జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్‌ని
## మర్యాదపూర్వకంగా కలిసిన సామేల్

**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఇంచార్జి మంత్రిగా నియామకమైన సంద ర్భంగా శుక్రవారం నాడు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ హైదరాబాద్ లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినట్లు సామేల్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆత్మకూరు (ఎం), జూన్13(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టా పత్రాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు కంబాలపల్లి అలివేలు, జిల్లాల పద్మమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేశం మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి,రంగ స్వప్న స్వామి, నోముల యాదగిరి,వేముల గణేష్,తవిటి వనజ మరియు గ్రామ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.మొదటి దశలో మండల కేంద్రానికి 42 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగింది. లబ్ధిదారుల ఇండ్ల భూమి పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, రెండో దశలో వచ్చే నెలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల మంజూరు జరుగుతుందని అని,ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఎలాంటి ఆటంకాలు,అవరోధాలు తలెత్తకుండా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య లకు మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# క్రీడ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఎంపికలు

### - ఎం.ఈ.ఓ.గోపాల్ రెడ్డి



**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** క్రీడా పాఠశాలలో 4వ, తరగతి ప్రవేశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుంచి 19 వరకు పరీక్షలు (క్రీడ పోటీలు) నిర్వహిస్తుందని, అందులో భాగంగా ఈనెల 18న క్రీడ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎం.ఈ.ఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పరీక్షలలో పాల్గొనడానికి తేదీ 01-09- 2016 నుంచి 31బి 08- 2017 మధ్య జన్మించిన వారై ఉండాలని చెప్పారు. 18న ఉదయం 9:30 గంటలకు ఈ క్రీడలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, షటిల్ రన్ , మెడిసిన్, బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సీ బులిటి అండ్ మెడికల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న గల విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని గోపాల్ రెడ్డి కోరారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు క్రీడ పాఠశాలలో ప్రవేశాలకు అవకాశం ఉంటుందన్నారు.

## తడి,పొడి చెత్త వేర్వేరు చేసి
## పారిశుద్ధ్య కార్మికులకు అందించాలి:కమీషనర్

**మోత్కూరు,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** తడి, పొడి చెత్తను వేర్వేరు వేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ కోరారు. శుక్రవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5వార్డులో తడి, పొడి చెత్త వేర్వేరు చేసి పారిశుద్ధ కార్మికులకు అందించాలని కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా




కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తమ వార్డులోకి పారిశుద్ధ కార్మికులు వచ్చినప్పుడు తడి, పొడి చెత్త హానికరమైన చెత్త,ను వేర్వేరు అందించి మోత్కూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, ఆర్.పి.లు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ..

### ఒక్కరోజులో 25 మంది ప్రవేశం..


### హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ ,ప్రవేట్ పాఠశాలలు గురువారం పున:ప్రారంభమైయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల బలోపతానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఆచార్య జయశంకర్ పేరుతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

ఈ క్రమంలో ఇటీవల ప్రభుత్వ పాఠశాలల ఉపా ధ్యాయులు తమ పాఠశాలలో విద్యను చేర్పించాలని ఇంటింటా ముమ్మరంగా ప్రచారం చేశారు. శుక్రవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్కరోజులోనే 6, 8, 10 తరగతులలో 25 మంది ప్రవేశం పొందినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.విద్యార్థులకు నోట్ బుక్స్, పుస్తకాలు, ఏకరూప దుస్తులు ప్రభుత్వం అందిస్తుందని విద్యా ర్థులను తమ పాఠశాల చేర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ల హన్మంత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఉపాధ్యాయులు తొౌ్ర ఉప్పలయ్య, దేవినేని అరవింద నాయుడు, ధర్మారపు వెంకటయ్య, ఏ.వెంకటచారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.







# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో వెంకటేశ్వర స్వామి, గోదాదేవి, పద్మావతి అమ్మవార్ల దేవస్థానంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

అర్చకులు కారంపూరి నర్సింహా చార్యులు ,అరునా చార్యులు,మనసా వెంకట రమణ చార్యులు,పారునంది దక్షణ మూర్తి గార్లచే శాంతిపాఠం,ద్వారాపూజ,మూర్తికుంభ హారాధన హెూమం,నిత్య పూర్ణాహుతి,స్వామి వారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాదం నిర్వహించారు .ఆలయ న నిర్మాణానికి దాత ఎగమాటి రాంరెడ్డి అరుణ గార్లు యాగశాలకు సుమారు 3 లక్షల రూపాయలు ప్రకటించారు ,స్థల దాత సూరం సోమిరెడ్డి ర,మాదేవి గార్లు ఆలయ అర్చకులు నివాస గృహాలకై సుమారు 25 లక్షల వరకు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఆలయఅభివృద్ధికి తోడ్పాటు అందించిన వారిని ఆలయ కమిటీ పక్షాన ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముప్ప వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న,కోశాధికారి అమనగంటి వెంకట్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌లు కొప్పుల కరుణాకర్ రెడ్డి,గుండా మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు మొగుళ్ల సోమయ్య,గుండా బాలాజీ,మెట్టు మంగేష్, మద్రి జయశ్రీ,సోలిపురం శైలజ,ముప్ప తిరుమల్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

తేదీ : 13/05/2025, శుక్రవారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 22,51,560/-**

శ్రీ స్వామి వారికి 1410 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 70,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,32,350/- |
| కైంకర్యములు | - | 2600/- |
| సుప్రభాతం. | - | 8000/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,22,700/- |
| వ్రతాలు | - | 89,600/- |
| వాహన పూజలు | - | 8,800/- |
| VIP దర్శనం | - | 2,10,000/- |
| ప్రచారశాఖ | - | 13,500/- |
| పాతగుట్ట | - | 22,640/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,62,000/- |
| యాదఋషి నిలయం | - | 90,270/- |
| సువర్ణ పుష్పార్చన | - | 73,316/- |
| శివాలయం | - | 12,300/- |
| శాశ్వత పూజలు. | - | 45,000/- |
| పుష్కరణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 10,20,730/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 22,051/- |
| లీజెస్ | - | ---- |
| ఇతరములు | - | 44,303/- |








## ప్రతి దరఖాస్తును పరిశీలిస్తున్నాం..

**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
రైతులు ఇచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలన చేసి, వారికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ తహాశీల్దార్ ఎం.ఉపేందర్. అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరు మండలం దాచారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాస్, సర్వేయర్ ఖాజా అహ్మద్ రికార్డు అసిస్టెంట్లు దాసరి వీరన్న , బుంగ చరణ్ రాజ్, రెవెన్యూ సిబ్బంది స్వామి, నర్సింహ్మా తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు చట్టలపై అవగాహన కలిగించిన కానుగంటి శ్రీశైలం

**యాదాద్రి,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండలం లోని రైతు వేదిక లీగల్ ఎయిడ్ డెడ్ క్లినిక్ జిల్లా న్యాయ సేవాధికారసంస్థ ఆదేశానుసారం పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం రైతు వేదిక లో హాజరై ప్రతి మంగళవారం శుక్రవారం విధిగా హాజరై వచ్చిన రైతులకు చట్టం అందరికి సమాన అవకాశాలు కల్పింస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరికీ న్యాయ సేవలు అందలని



ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశం ప్రజల ముందుకు వచ్చి మనకు చట్టం ఇచ్చిన హోక్కులు చట్టం ద్వారా అందే సేవలనీ వినియోగం చేసు కోవాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిపై ఏవిధంగా న్యాయసేవలు విష యాలు తెలియజేయడం జరిగించి ముఖ్యంగా - రైతులు సివిల్ క్రిమినల్ చట్టాల పట్ల అందర " అవగాహన కలిగి ఉండి ఉతచి న్యాయి సేవలను అందరు ఉప మోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలో13 మంది రైతులు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు.

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శులుగా అశోక్, నాగరాజు

**మోటకొండూరు,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ మోట కొండూరు మండలం ప్రధాన కార్యదర్శిగాలు గా మండల కేంద్రానికి చెందిన మల్గ అశోక్,కాటేపల్లి గ్రామానికి చెందిన దాసం నాగరాజులు ఎన్నికయ్యారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు యేల్లంల శ్రీధర్ రెడ్డి వారికి నియామక పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో కష్టపడిన వారికి పదవులు





దక్కుతాయని అన్నారు మాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా ,మండల ,నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మాపై పెట్టుకున్న నమ్మకానికి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాషాయా జెండా ఎగిరే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకన్న పలువురికి ఆదర్శం

**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు దాసరి వెంకన్న దేవరుప్పుల మండలం ధరావత్ తండా ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. పాఠశాలలు పున: ప్రారంభమైన సందర్భంగా



స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాల 5వ తరగతి పూర్తి చేసిన తన కుమారుడు రాహుల్" ను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ, తరగతిలో చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని విద్యార్థి సంపూర్ణ మనోవికాసానికి దోహదపడే విద్య బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకన్న తమ కుమారుడిని తమ పాఠశాలలో చేర్పించడం పట్ల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి ఆ పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి..వెంకన్న"ను అభినందించారు.



## చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలి

**గట్టుప్పల, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
గ్రామాల్లో 30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండల పరిధిలోని వెలమ కన్నె గ్రామంలో 1.2 అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట-అంగన్వాడి బాటలో భాగంగా పోషణ వాటిక కార్యక్రమం లో కిచెన్ గార్డెన్ నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి ఈ సందర్భంగా పిడి కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో బాలింతలకు గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉండాలని సూచిం చారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యానందిస్తారని అలాగే పౌష్టికాహారం కూడా అందిస్తున్నా రని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లావణ్య కుమారి. Acdpo వెంకటమ్మ, సూపర్వైజర్ శివేష. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సుభాష్. మహేష్ voa స్వరాజ్యం. రిజ్వాన vo అధ్యక్షురాలు మీరాభి. అంగన్వాడీ టీచర్స్ వనజ సంతోష. యూత్ సభ్యులు రావుల ఎల్లప్ప .మహేష్ చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## పిడుగు పాటు గేదె మృతి



**మోత్కూరు, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం రాగి బావి గ్రామంలో శుక్రవారం సాయత్రం ఉరుముల మెరుపులు వర్షం తో పాటు పిడుగు పడింది. అదే గ్రామానికి చెందిన బిల్లపాటి సోమిరెడ్డి అనే రైతు ప్రతిరోజు మాదిరిగానే గేదె మేతకు ఊరి బయటికి తీసుకెళ్లగా పిడుగు పడటంతో సుమారు లక్ష రూపాయలు విలువైన గేదె మృతి చెందడంతో రైతు సోమిరెడ్డి కన్నీటీ పర్యంతమైయ్యారు. రైతు సోమిరెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య ప్రభుత్వాన్ని కోరారు.



## రహదారిపై గుంత.. రాకపోకలకు చింత

**గట్టుప్పల, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
గట్టుప్పల మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పెట్రోల్ బాంక్ వద్ద రోడ్డు పై గుంతలు ఏర్పడి ప్రమాదకరం గా మారాయి. వర్షానికి గుంతలో నీరు చేరడంతో ద్విచక్ర వాహనాదారులు ప్రయాణికులు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు నిత్యం వందలాది వాహనాలు ఈ రహదారి పై రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పై ఉన్న గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన రాపోలు ఎల్లయ్య ఎల్లమ్మ చిన్నారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఎల్లంకి గ్రామంలోని రఘురామ మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ ,జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, నాయకులు ఇడం శ్రీనివాస్, ఎడ్ల నరేందర్ రెడ్డి, తలారి నరసింహ, పాశం సతీష్ రెడ్డి, వరికుప్పల కాశీరాం, పోషబోయిన జంగయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.







## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**-జిల్లా విద్యాధికారి కే.సత్యనారాయణ**

**కాటేపల్లి ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు అక్షరాభ్యాసం**

**మోటకొండూర్, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ అన్నారు. మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో ప్రైమరీ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా జాయిన్ అయినా 12 మంది ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ,విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్స్ ,మధ్యాహ్న భోజనంలో రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు .అలాగే కంప్యూటర్ తో ఏ ఐ విద్యాబోధన కూడా బోధిస్తున్నామని కాబట్టి గ్రామ పరిసర ప్రాంత తల్లిదండ్రులంతా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోని చేర్పించి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే రఘురాం రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ ,ప్రధాన ఉపాధ్యాయులు బాల గంగాధర్ రెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ మంజుల, ఉపాధ్యాయులు శంకర్, శాంతకుమారి, నరేందర్ ,గ్రామ మాజీ సర్పంచ్ మంత్రి రాజు ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెంలో అమ్మ మాట అంగన్వాడి బాట

**మోటకొండూరు/ వార్తా వేదిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో త్రీ ప్లస్ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయుటకు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.తల్లులతో కలిసి ర్యాలి తీశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ, పిల్లల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.



## హైదర్‌గూడ సంఘటనపై సానుభూతి వ్యక్తం చేసిన మల్లారెడ్డి



**మైలర్‌దేవ్‌పల్లి,జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
హైదర్‌గూడా చౌరస్తాలో నిన్న జరిగిన విమాన ప్రమా దంలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు సంఘీభావంగా అత్తాపూర్ డివిజన్‌లో శుక్రవారం నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి హాజరై, మాట్లాడుతూ.. ఇలాంటి దుర్ఘ టనలు జరగడం అత్యంత దురదృష్టకరం. 265 మంది ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. మృతుల కుటుంబా లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ నివాళి కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ కొమురయ్య, విజయ్ కుమార్, కిరణ్ చారి, నల్లింగ్ రమేష్, జి.రాజు, సోల్కర్ రెడ్డి, పి.వెంకట్ రెడ్డి, ఎస్. వాసు, శశికాంత్ శర్మ, ఉమా, సతీష్, శ్రీను, విజయ్, స్వామి, సాయి యాదవ్, శేఖర్ రెడ్డి, రాము, బిస భరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోచం సోమయ్యకు నివాళులర్పించిన నాయకులు

**మోత్కూర్,జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం మండల నాయకుడు ,సుమంగళి ఫంక్షన్ హాల్ యజమాని పోచం సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెంధారు.శుక్రవారం నాడు స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన దశదిన కర్మ సందర్భంగా పలువురు నాయకులు సోమయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రుగౌడ్, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,పి ఆర్. టి .యు. గుండాల మండల అధ్యక్షుడు జంపాల రాజు,మండల కాంగ్రెస్ నాయకులు కారుపోతుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీను, బయ్యని రాజు,ఉయ్యాల అంజయ్య,, పద్మ శాలి సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య,ఎడ్ల మధు,జర్నలిస్టులు ఎస్. ఎన్. చారి,ధబ్బేటి సోంబాబు,కుటుంబ సభ్యులు పోచం యాదమ్మ, ఆనంద్,గోపి,పద్మజ,సృజన, తదితరులు పాల్గోన్నారు.

## జోరుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ముగ్గుల కార్యక్రమం

**పండుగ వాతావరణంలా జరుపుకుంటున్న లబ్దిదారులు**

**-ఓబీసీ మండల అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్**

**ఆత్మకూరు (ఎం), జూన్ 13(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం అన్ని గ్రామాలలో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ముగ్గుల కార్యక్రమం. మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ మాట్లా డుతూ.. ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కు పేదింటి ఇండ్ల కల తీరుస్తున్న



ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలం లోని మొదటి విడత గా 350 ఇందిరమ్మ ఇళ్లను,రెండవ విడత నుండి 400 ఇళ్లను ప్రతి సంవత్సరం విడుతాల వారిగా వుంటుందని,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోయడంతో పేదింటి వారికి పండుగ వాతావరణంలా జరుపుకోవడం వారి కుటుంబాలకు కల సాకారం అవుతునందున ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.






దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మామ మద్దెల ప్రసాద్ సంస్మరణ సభలో పాల్గొన్న ఉమ్మడి పిఏ పల్లి మండల మాజీ జడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి ఏవి రెడ్డి

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** శుక్రవారం పీ ఏ పల్లి మండల కేంద్రంలోని ఆర్ అండ్ ఆర్ సెంటర్ ఫంక్షన్ హాల్ లో దుగ్యాల గ్రామానికి చెందిన బుర్రి వెంకన్న వరలక్ష్మి గార్ల కుమార్తెలు ( నిహారిక నిత్యశ్రీ)



ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జాలే నరసింహారెడ్డి పీసీసి సభ్యులు చందంపేట పిఎసిఎస్ చైర్మన్ ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ అలుగువెల్లి శోభా ఏవీ రెడ్డి, మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, కోరుట్ల వెంకన్న, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**దేవరకొండ, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** పీఏ పల్లి మండలంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న వరలక్ష్మి- గార్ల కుమార్తెలు నిహారిక నిత్యశ్రీ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ ప్రజా సాక్షి రిపోర్టర్ బాసి పాక రవి పీఏ పల్లి మండలం టీఎస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆర్ .వి.టి ఎర్ర ప్రసాదు ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు సంజీవ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




**దేవరకొండ,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మామగారైన క్రీ"శే" శ్రీ మద్దెల ప్రసాద్ గారి సంస్మరణ సభలో పాల్గొన్న కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి




## నల్లగొండలో మెడికల్ క్యాంపు

**నల్లగొండ,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల మరియు ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు 2025 జూన్ 15 మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జబ్బులు ఉన్నవారు 2,3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు మరియు పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారు.
స్థలం: ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం, సిపిఎం కార్యాలయం వద్ద, బస్టాండ్ రోడ్, నల్లగొండ. ఇంకా ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9490098311 సంప్రదించాలని కోరారు.








## బాధ్యులైన డాక్టర్లను సస్పెండ్ చేయాలి

- శిశువు మృతికి కారణమైన వైద్య సిబ్బందిపై విచారణ జరిపించాలి
- ఝాన్సీ కుటుంబాన్ని ఆదుకోవాలి.
- ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన
- ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గణేష్ నాయక్

**నల్లగొండ, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన ఝాన్సీ (18)అనే గిరిజన మహిళకు సరైన వైద్యం అందించకపోవడం తోనే శిశు వు మృతి చెందాడని, ఝాన్సీ పరిస్థితి విషమంగా ఉందని ఎల్ హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గణేష్ నాయక్ ఆరోపించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువు మరణానికి కారణ మైన వైద్య సిబ్బందిని విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గుడిపల్లి మండలం కేశరాజు పల్లి తండాకు చెందిన జటావత్ సుమన్ తన భార్య ఝాన్సీని మొదటి కాన్పు కోసం ఈనెల ఆరవ తేదీన నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాడు. అప్పటి నుండి ఆమెకు వైద్య సిబ్బంది సేవలు



అందిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఝాన్సీకి కాన్పు చేసేందుకు వైద్యులు ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లారు. ఆమెకు ఆపరేషన్ చేసిన వైద్యులు మృత శిశువు జన్మించిందని కుటుంబ




సభ్యులకు అప్పగించారు. కాన్పు సమయంలో ఝాన్సీ ఆరోగ్య పరిస్థితి విషమించిందని చెప్పి ఆసుపత్రి లోని ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా మారడంతో ఆమెను హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన కుటుంబానికి వైద్యుల నిర్లక్ష్యం వల్ల తీరని నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వికలాంగుడైన ఝాన్సీ భర్త సుమన్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతోపాటు, ఇందిరమ్మ ఇల్లు, మూడు ఎకరాల వ్యవసాయ భూమి, కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేయడంతో ఆందోళన కారుల వద్దకు డిఆర్ఓ అశోక్ రెడ్డి వచ్చి ఆందోళన ను విరమించాలని కోరారు. డిమాండ్లను తనకు రాసి ఇవ్వాలని ప్రభుత్వంతో చర్చించి తగిన విధంగా న్యాయం చేసేలా చూస్తానని ఆయన ఆందోళన కారులకు హామీ ఇవ్వడంతో శాంతించిన ఆందోళన కారులు తమ ఆందోళన విరమించారు.

### బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఝాన్సీ భర్త సుమన్ ఫిర్యాదు

తన కుమారుడి చావుకి, తన భార్య పరిస్థితి విషమంగా మారడానికి కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఝాన్సీ భర్త సుమన్ శుక్రవారం రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో తన భార్యకు వాడిన మందులు, ఆపరేషన్ చేసే సమయంలో రికార్డ్ అయిన సీసీటీవీ ఫుటేజీలను సేకరించాలని ఆయన తన వినతిపత్రంలో పోలీసులను కోరారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు పెన్షన్‌తో పాటు ఇంటి స్థలము మంజూరు చేయాలి

**నల్లగొండ,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, పెన్షన్ తో పాటు, ఇంటి స్థలము వెంటనే మంజూరు చేయాలని ప్రధాన డిమాండ్తో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి ఉద్యమకారులు వినతి పత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, టీజేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి మాట్లా డుతూ.. వేలాదిమంది అమరత్వము, లక్షలాదిమంది పోరాట ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడింది, గత ప్రభుత్వ 10 సంవత్సరముల పాలనలో ఉద్యమకారులను ఉద్దేశ పూర్వకంగా విస్మరించింది ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా గుర్తింపు లేక



మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారు ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల లో ఉద్యమకారుల గౌరవాన్ని కాపాడుతామని స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతు న్నప్పటికీ ఉద్యమకారుల హామీలను పట్టించుకోవడం లేదు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలము, హెల్త్ కార్డు, కనీస గౌరవ వేతనం, బస్సు పాసులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఇందూరు సాగర్, గుండెబోయిన నాగేశ్వరరావు, వంటి పాక యాదగిరి ,ఈ వెంకటేశం ,జి యాదగిరి, ఎల్ క్రాంతి కుమార్, ధీరావత్ వీర నాయక్, బి నర్సింలు, రాపోలు శ్రీనివాసులు, కల్లూరి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీ.శే. ప్రసాద్ కుమార్ సంస్మరణ సభకు హాజరైన పీఏ పల్లి మండల కాంగ్రెస్ నాయకులు

**దేవరకొండ, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలో సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మామ గారైనటువంటి శ్రీ ప్రసాద్ కుమార్ సంస్మరణ సభ కార్యక్రమానికి పీఏ పల్లి మండలం నుండి సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్ వెంకట్ రెడ్డి పాల్వాయి పీఏ పల్లి మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మట సతీష్ రెడ్డి, అక్కంపల్లి మాజీ సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్, పీఏపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఎమ్మెల్యే బాలునాయక్ ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ మాజీ ఎంపీటీసీ బన్సీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పీఏపల్లి మండల నాయకులు ఘనపురం శంకర్,



పీఏ పల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్లిగొర్ల కోటేష్ యాదవ్, మేగావత్ శ్రీరామ్ నాయక్, శేఖర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఆమటి శివ, తదితరులు పాల్గొనడం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

**చిట్యాల, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** గుండ్రాంపల్లిలో శుక్రవారం రోజున అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మూడు సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడిలో చేర్పించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు. అంగన్వాడి టీచర్స్ పి.లక్ష్మమ్మ. బి.జంగమ్మ, బిఇందిర, డి కళమ్మ. ఆయాలు కిష్టమ్మ, ఆర్.కవితలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉద్దేశించి ప్రజలు ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంతో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆట పాటలతో చిన్నారులకు విద్యను అంగన్వాడి కేంద్రాల్లో లభిస్తుంది



అన్నారు. గ్రామంలోని మూడు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రంలో చేరి మంచి పౌష్టికాహారంతో ఎదిగి మంచి విద్యని అభ్యసించాలని అన్నారు.



## మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

### పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటియుసి కార్యదర్శి డిమాండ్

**నల్లగొండ,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం లో నల్లగొండ మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వర్ రావు కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెమోరాండము అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024లో పెంచాల్సిన వేతనాలు నేటి కి కూడా పెంచకుండా కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారని అన్నారు. రోజురోజుకు నిత్యావసర సరుకులు ధరలు పెరుగుతున్న మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు మాత్రం పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ప్రజలకు తాగు నీరూ అందించే కార్మికులకు ప్రతినెల వేతనాలు సక్రమంగా



రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస వేతనం చట్టాలు అమలు చేయకుండా మిషన్ భగీరథ కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల వేతనాలు వెంటనే పెంచి 2024 నుంచి ఏరియర్స్ తో సహా కలిపి చెల్లించాలని కోరారు. ఏజెన్సీలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచకపోతే పోరాటం చేయాల్సి వస్తుందని దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే ఎస్ రెడ్డి, మిషన్ భగీరద కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి జానీ, ఏ సైదులు, టీ సత్యనారాయణ,ఎం రామకృష్ణ, ఎస్ మహేష్, పి రాజు, వై లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.







## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు

### ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శోభారాణి

**సంగారెడ్డి,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పోటీపడి విద్యాబోధన చేస్తున్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఆమె మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం లో 100 అడ్మిషన్లు, ద్వితీయ సంవత్సరంలో 198 అడ్మిషన్లు జరిగినట్లు తెలిపారు. ఎంపీసీ బైపిసి సిఇసి హెచ్ఈసి గ్రూపుల్లో తెలుగు ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రథమాద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన జరుగుతుందన్నారు. గ్రామ గ్రామానికి వెళ్లి ప్రభుత్వ కళాశాలలోనే సీటు పొందేలా అవగాహన కల్పించామన్నారు. కళాశాల ద్వారా ఉర్దూ ఏఐటి ఒకేషనల్ కోర్సు తో పాటు ఎలక్ట్రానిక్ ఆటోమొబైల్ కంప్యూటర్ వంటి కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధిలో దాతలు సహకరించాలని ప్రిన్సిపాల్ శోభారాణి విజ్ఞప్తి చేశారు.

## సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా పి.ప్రావీణ్య బాధ్యతల స్వీకరణ



**సంగారెడ్డి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్‌కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా పి.ప్రావీణ్య, ఐఏఎస్, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్‌గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్


**దేవరకొండ, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పేరు వాళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ గతిజ బషీర్ కుమార్తె రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆశీర్వదించారు.



## రక్తదానం మనిషికి వరం..

అన్ని దానాలలోకి అన్న దానం గొప్ప అన్నది నాటి మాట. రక్త దానమే మేటి దానం అన్నది నేటి మాట.

ప్రపంచంలోని నేటి శాస్త్ర విజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే కొండ మీది కోతినైనా కొని భూమి పైకి తీసుక రావచ్చు. మరియు ఏ వస్తువు నైనా కృత్రిమంగా తయారు చేయ వచ్చు. ఆఖరికి మానవుని వివిధ అవయవాలనూ తయారు చేయ వచ్చు, కేవలం ఒక్క రక్తాన్ని తప్ప.




ఇక ఈ రక్తమన్నది అవసరానికి దొరకక, వివిధ రోడ్డు ప్రమాదాలలో, వివిధ శస్త్ర చికిత్సలలో ఎంతో మంది మరణించడం మనం చూస్తూ ఉన్నాము. నిజానికి చెప్పాలంటే ప్రతి మనిషిలో సగటున ఐదు లీటర్ల రక్తం ఉంటుంది, ప్రతీ మూడు నెలల కొకసారి 350 మిల్లీ లీటర్ల (ఒక యూనిట్) రక్తం 18 నుండి 65 సంవత్సరాల లోపు ఆరోగ్య వంతులైన స్త్రీ పురుషులు రక్తం దానం చేయ వచ్చును.

ఇన్ని కోట్ల మంది జనాభా ఉన్నా ఇంక రక్తం దొరకక దేశం లో రోజూ కొన్ని వందల మంది చనిపోతున్నారంటే ఇది కేవలం ప్రజల్లో అవగాహన లోపం వల్లనే. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే రక్త దానం వల్ల రక్తం తీసుకున్న వారికి మాత్రమే కాదు,రక్త దాతలకు కూడా గుండె సంబంధిత వ్యాధుల మరియు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు 80 శాతం తగ్గుతాయని శాస్త్రీయంగా నిరూపించ బడినది.

కావునా రక్త దానం గురించి ఆలోచించడం కేవలం ప్రభుత్వం పని మాత్రమే అని అనుకోకుండా, మనం ప్రతీ ఒక్కరం రక్త దానం గురించి ప్రచారం చేద్దాం మరియు మనందరం అవకాశం చేసుకునీ రక్త దానం చేద్దాం. సమాజంలో రక్తం దొరకక మనుషులు చనిపోయారన్న మాటలను చరిత్ర పుటలకే పరిమితం చేద్దాం.

జై హింద్...



**- కొండా మోహన్, DFO**
**హైదరాబాద్, 7989748529.**




# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చౌటుప్పల్‌లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ : మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు పద్మశాలి కాలనీలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి, వైద్య సిబ్బందితో మెడికల్ ఆఫీసర్ చింతకింది కాటంరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ మధుమోహన్, ఆశ వర్కర్లు, మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీ తిరుగుతూ కాలనీవాసులు తమ ఇండ్లలోని తడి చెత్త, పొడి చెత్త లను స్వచ్ఛ ఆటోకు మాత్రమే ఇవ్వాలనీ, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, డెంగ్యూ మలేరియా, అంటురోగాల బారిన పడకుండా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుందాం – పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. కాలనీలో అపరిశుభ్రంగా ఉన్న నివాసాలను గుర్తించి ఆ ఓనర్స్ తో మాట్లాడి శుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేసీ, పరిశుభ్రంగా లేనియెడల చట్టరీత్య తగిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. కాలనీలోని డ్రైనేజీలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫినాయిల్ చల్లడం, నీరు నిల్వగా ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. అదేవిధంగా పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కార్మికులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వీసు రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం : సిపిఐ నిరసన



**చౌటుప్పల్, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీసు రోడ్ల వెంట నాణ్యత లేకుండా డ్రైనేజీలను నిర్మించడం పట్ల సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సర్వీసు రోడ్ లో నిలిచిపోయిన వర్షం నీటి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సర్వీసు రోడ్లను, డ్రైనేజీలను నాణ్యత లేకుండా పూర్తిగా అస్తవ్యస్తంగా నిర్మిస్తున్నారని, సర్వీస్ రోడ్లు పూర్తి చేయక పోవడం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజీలు నాణ్యత లేకపోవడం వల్ల డ్రైనేజీలపై నుండి ఏ చిన్న వాహనం వెళ్లిన కూలిపోతున్నాయని, దీనిపై వెంటనే అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకొని, నాణ్యతతో కూడిన డ్రైనేజీలను, సర్వీసు రోడ్లను వేగవంతంగా నిర్మించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

### మట్టి రోడ్లు, వరద నీటి సమస్యపై అధికారులకు సూచనలు

### నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి




**మైలర్‌దేవ్‌పల్లి, 13 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని బంజారా కాలనీలో భూగర్భ డ్రైనేజ్ మరియు రోడ్డు సమస్యలపై శుక్రవారం స్థల పరిశీలన చేపట్టారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ పర్యటన నిర్వహించారు. ఆయనతో పాటు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ & ఎస్.బి. అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ డౌన్ లో ఉన్నందున వర్షాకాలంలో వరదనీరు నిలిచిపోవడం, భూగర్భ డ్రైనేజ్ లైన్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మట్టి రోడ్డుల కారణంగా పరిస్థితి మరింత కష్టతరమైందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తక్షణమే పూర్తి స్థాయి ప్రణాళిక రూపొందించాలని జిహెచ్ఎంసి అధికారు లకు, డ్రైనేజ్ పైప్‌లైన్ సమస్యపై తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ఎస్‌బి అధికారులకు ఆయన సూచించారు. స్టోర్మ్ వాటర్ డ్రెయినేజ్ నిర్మాణం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో వాటర్ బోర్డు డీజీయం రేణుక, సూపర్వైజర్ ప్రసాద్, జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, నాయకులు బుచ్చిరెడ్డి, చందు నాయక్, ఎల్వీ రెడ్డి, తలారి చిన్న, మన్మోహన్ రెడ్డి, శ్రీకాంత్, శంకర్, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

### - నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** పెద్ద శంకరంపేట పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొనీ సామూహిక అక్షరభ్యాసం పిల్లలతో చేయించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అందుకు అనుగుణంగానే పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థుల యొక్క నోటు పుస్తకాలను మరియు విద్యార్థుల యొక్క యూనిఫాం లను పాఠశాల ప్రారంభం అయిన మొదటి రోజే విద్యారులకు అందిస్తున్నాం గత బిఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలుగా పాఠశాలలు ప్రారంభం అయిన ఒక నెల అయిన సరే పాఠశాలలకు పుస్తకాలు కానీ యూనిఫాం లను కానీ అందించే వారు కాదని ఎమ్మెల్యే గారు అన్నారు. ప్రభుత్వం కొత్త ఆలోచనతో ప్రీ ప్రైమరీ నర్సరీ ఎల్కేజీ యూకేజీ, వంటి తరగతులను కూడా మొదలు పెడుతుందని రాష్ట్రంలో కొన్ని పాఠశాలలో మొదటగా ప్రారంభిస్తున్నామని తరువాత అన్ని పాఠశాలలో కూడా ఇదే మాదిరిగా తరగతులు నిర్వహిస్తామని ఎమ్మెల్యే అన్నారు .

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారాన్ని అందించాలని ఉద్దేశం తో మధ్యాహ్నం భోజనం లో మంచి ఆహారాన్ని అందిస్తున్నాం అని అలగే 10 వ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ లను కూడా అందివ్వడం జరుగుతుందని వారు అన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంత మంచి పనులను చేపడుతుంది కావున విద్యార్థులు కూడా మంచిగా చదివి గొప్ప స్థాయికి ఎదగాలని విద్యను నేర్పిన గురువులకు మరియు మీ తల్లి తండ్రులకు మంచి పేరును తీసుకొనిరావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే గారు సామూహిక అక్షరభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి. పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్, నారా గౌడ్, ఆర్యన్ సంతోష్ కుమార్, దాచా సంగమేశ్వర్ సేటు, సుభాష్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్‌లో డ్రైన్స్ ఔట్ లేట్ సమస్యల గురించి కాలనీవాసులతో పర్యటించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్ బి నగర్, జూన్ 13(వార్త వేదిక సూర్య):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ నందు డ్రైన్స్ ఔట్ లేట్ సమస్యల గురించి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, నాయకులు, కాలనీవాసులతో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ కాలనీ నందు సుధీర్ రెడ్డి చొరవతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవడం జరిగింది అని గుర్తు చేశారు. కేవలం ఒక రోడ్డు వలన ఎత్తుపల్లాలు సరిలేకపోవడంతో డ్రైన్స్ ఔట్ లేట్ లేక చిన్నపాటి వర్షానికి వర్షపునీరు నిలుస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు వెనుక ఒక ప్రైవేటు స్థలం ఉన్న నేపథ్యంలో ఆస్థల యజమానులను పిలిపించి నూతన డ్రైన్స్ నిర్మాణ పనులకు వారిని ఒప్పించి తగు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, మిట్ట రామ్మోహన్, కాలనీవాసులు బాలజీనాధ్, కరుణాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
www.vaarthavedhikasurya.com

# తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి దర్శన సమయంలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛారణలతో ఆయనకు ఆశీర్వచనాలు ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు, పర్యటనా విభాగం సిబ్బంది ఎమ్మెల్యేకి అన్ని ఏర్పాట్లు సమకూర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...తిరుమల శ్రీవారి దర్శనం జీవితానికే ఒక గొప్ప పుణ్యం. ప్రజల సుఖసంతోషాల కోసం స్వామివారి ఆశీస్సులు కోరాను అని తెలిపారు.

# మలక్పేట్ డెఫ్ & డం ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యాక్రమం

**సికింద్రాబాద్, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** శుక్రవారం మలక్పేట్ డెఫ్ & డం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాస



కార్యాక్రమం నిర్వహించారు. అనంతరం అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కలిసి అక్షరాలు దిద్దించారు. విద్యార్థులు మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని టీచర్లు ఆకాంక్షించారు. నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు.





**ఎల్ బి నగర్, జూన్ 13 (వార్త వేదిక సూర్య):**
**తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి.**

# మదుబన్ కాలనీ నుండి వృద్ధ మహిళ అదృశ్యం

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మదుబన్ కాలనీకి చెందిన చిట్టి లక్ష్మి ( 75), రాం రెడ్డి, జూన్ 10వ తేదీ ఉదయం తన కుమారుని స్క్రాప్ షాప్ వద్దకు వెళ్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. అయితే అనంతరం తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెదికినా ఆమె అచూకీ లభించలేదు. ఈ మేరకు ఆమె కుమారుడు అచ్చి రెడ్డి మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయించాడు. అమె అచూకీ ఎవరికైనా తెలిసిన లేదా ఆమె ఎక్కడైనా కనిపించినట్లయితే దయచేసి ఈ ఫోన్ నంబర్లకు 94906 17459, 87125 68230, 93912 79233 సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.






**దేవరకొండ, జూన్ 13 (వార్త వేదిక సూర్య): కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పేర్వాల గ్రామ మాజీ సర్పంచ్ ఖతిజ బషీర్ కుమార్తె రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పేర్వాల మాజీ ఎంపీటీసీ పేర్వాల వెంకటయ్య డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల సత్యనారాయణ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నేరుడగుమ్ము మండల నాయకులు తుమ్మలపల్లి సురేందర్ రెడ్డి డాక్టర్ శ్రీనివాస్ చారి జక్కల సతీష్ యాదవ్ రోహిత్ రెడ్డి పి ముత్యాలు ఉత్తమ ఉపాధ్యాయులు గిరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.**

# తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహించిన ఎంఈఓ కస్నా నాయక్

**మహేశ్వరం, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం తుమ్మలూరు పాఠశాలల పునఃప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వేదపండితులతో ఘనంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది.మండల విద్యాధికారి ముఖ్యతిధిగా హాజరయి కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించడం జరిగింది.గ్రామంలోని విద్యార్థుల తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో తమ పిల్లలతో పాటు ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రతి విద్యార్థి మరియు తల్లితండ్రులతో గణపతి పూజ, సరస్వతి పూజ నిర్వహించి పిల్లలతో అక్షరాభ్యాసం నిర్వహించారు.

అలాగే తుమ్మలూరులోని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పాఠశాల ఏర్పాటు చేసుకున్న డిజిటల్ ల్యాబ్ ఎంఈఓ కస్నా నాయక్, ప్రారంభించారు.అదేవిదంగా విద్యార్థుల కోసం పాఠశాలలో ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక లైబ్రరీని, వాటర్ ఫిల్టర్ ని ఎంఈఓ ప్రారంభించడం జరిగింది.

మండల విద్యాధికారి మాట్లాడుతూ మహేశ్వరం మండలంలోనే తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ విద్యార్థులకి అవసరమైన అన్ని సదుపాయలు సమాకుర్చుకుంటూ



ఉత్తమంగా నిలుస్తున్నారు. అమెజాన్, వేదాంషి ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యార్థులకి అవసమైనా అన్ని మౌలిక వసతులు సమాకుర్చుకుంటున్నారని, ప్రయివేట్ పాఠశాలకన్నా దీటుగా నాణ్యమైన విద్యని ఈ పాఠశాలలో అందిస్తున్నారు కాబట్టి తుమ్మలూరు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

అంగన్వాడీ టీచర్స్ అమృత మరియు తేజ వారి విద్యార్థులతో కలిసి



ఈ అక్షరాభ్యాసంలో పాల్గొనటం జరిగింది.

అదేవిదంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకి ఎంఈఓ కస్నా నాయక్, పాఠశాలల ప్రాధనోపాధ్యాయులు చంద్రమౌళి, రవిప్రకాష్ కలిసి బుక్స్, యూనిఫామ్స్‌ని అందజేయడం జరిగింది. నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, పూర్వ విద్యార్తులు కటికల.యాదగిరి, శ్రీను వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో అంగన్వాడి బడిబాట నిర్వహించిన సిడిపిఓ శాంతి

**మహేశ్వరం, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ గూడూరు గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు మహేశ్వరం సీడీపీఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగన్వాడి కేంద్రం లో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించటం జరిగింది.దీని లో భాగంగా 2025 -26 విద్యా సంవత్సరానికి గాను అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను ఆహ్వానించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీడీపీఓ శాంతి, పూర్వ ప్రాథమిక విద్యా వలన పిల్లలలో కలిగే వివిధ రకాల అభివృద్ధిలను మరియు ప్రైవేట్ స్కూల్ లకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున విద్యాబోధన విధానం, ప్రీస్కూల్ టైమ్ టేబుల్, సిలబస్,కార్నర్స్, అసెస్మెంట్ కార్డ్స్ , ప్రీస్కూల్ కిట్ గురించి చెప్పటం జరిగింది .ప్రీస్కూల్ ద్వారా పిల్లల్లో శారీరక , మేధో, మానసిక, భాష, పూర్వ లిఖిత, పూర్వ పఠన అభివృద్ధిల గురించి చెప్పడం జరిగింది

మూడు సంవత్సరాలు నిండిన బాల బాలికలను అంగన్వాడీ కేంద్రమునకు పంపించాలని కోరటం జరిగింది. అక్షరాభ్యం కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

అలాగే అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగింది .కిచెన్ గార్డెన్ లో ఆకుకూరలు కూరగాయ మొక్కలు




నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీడీపీఓ శాంతి, అంగన్వాడి సూపర్వైజర్ సబిత, ఎంఈఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణ, అలాగే ప్రైమరీ స్కూల్స్ హెచ్ఎం ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం

**మహేశ్వరం, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండల కేంద్రంలో రఘుపతి కాంప్లెక్స్లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం జెండా గజ్జల నిర్మాణం పూర్తిచేయడం జులై 7న ఎమ్మా



ర్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారుఅలాగే మన ఉద్యమానికి సహకరించిన గ్రామాల్లో ఉన్న అన్ని కుల పెద్దలను పార్టీల కతీతంగా ఆహ్వానించి సత్కరించడం చేయాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాజీ అధ్యక్షులు జంగన్న మాదిగ శేఖర్, మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మాదిగ, ఎర్ర రాజు మాదిగ, రాములు మాదిగ, స్వర్ణ గంటి ఆకాష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభ సమయంలో దేశ ప్రజలంతా కేంద్రానికి అండగా ఉండాలి

## భారతీయ జనతా పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 13 (వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని రేకెత్తించింది. ఈ ప్రమాదంపై రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ గుండె తడిచే భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రమాదం గురించి మాట్లాడాలంటే మాటలు రావడం లేదు. గుండె తరుక్కుపోతుంది. విమానంలో ప్రయాణించినవారంతా ఆశలతో బయలుదేరిన వారు. చిన్నపిల్లలు, యువత, వృద్ధులు – ఒక్కసారిగా అందరి ప్రయాణం



మరణయాత్రగా మారింది,అని పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో విమానం కూలిన కాలేజీలో ఉన్న అమాయక మెడికల్ విద్యార్థులూ ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంటూ, వారికి ఈ ప్రమాదంతో ఎలాంటి సంబంధం లేదు. వారు భోజనం చేస్తుండగా విమానం వారి మీద కుప్పకూలింది. ఇది శతాబ్దపు ఘోరమైన మానవీయ విషాదం అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ రెడ్డి ఈ విపత్తును జాతీయ విషాదంగా పేర్కొంటూ, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో దేశ ప్రజలంతా కేంద్రానికి అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విమానంలో వివిధ మతాలకు చెందినవారు ప్రయాణిస్తూ ఉండొచ్చు. కానీ, ఆ దేవుడు వారిని కాపాడలేకపోయాడన్న ఆలోచన బాధాకరంగా మారింది అని అన్నారు.





# అమాయకులపై అక్రమ కేసులు ఖండిస్తున్నాం : అందెల

## బాధిత కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం,జూన్ 13 (వార్త వేదిక సూర్య):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ నాడు రాత్రి సమయంలో గోమాత కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం

నియోజకవర్గం జల్‌పల్లిలో నివసిస్తున్న అమాయక హిందువులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిని చంచలగూడ జైలుకు రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు,, జల్ పల్లి గ్రామంలో బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు వారి నివాసానికి వెళ్లి అరెస్ట్ అయిన హిందూ యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని అందించారు.

ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, న్యాయపరమైన సహాయంతోపాటు భారతీయ జనతా పార్టీ వారి వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని వత్తిడి చర్యలు కొనసాగితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, శాంత కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No:TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**